# చౌడాపూర్ మండల నూతన తహసిల్దార్‌గా వహీదా ఖాతూన్



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 31(నగర నిజం ):చౌడాపూర్ మండల నూతన తహసీల్దార్ గా వహీదా ఖాతూన్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.తహసీల్దార్ కి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,వెంకటయ్య గౌడ్.ల్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చెన్నయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,మండల కాంగ్రెస్‌పార్టీసీనియర్ నాయకులు సంటీయాదయ్య,తొంబచిన్నయ్య,మన్యం,గోపాల్,శ్రీను.ల్,రమేష్,శ్రీశైలం,మణికంఠ,శరత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.


# సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది

- ఆర్టీఐ దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు చర్యలు తీసుకునే వరకు పోరాడి తీరుతాం
- మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్





మే 31(నగరనిజం ప్రతినిధి)సామాన్యులకి బ్రహ్మాస్త్రంగా పని చేస్తున్న సమాచార హక్కు చట్టం ప్రకారం చేసుకున్న దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ అందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ ను జిల్లా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచారం కోసం ఇచ్చిన దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం చేసి, కాలయాపన చేస్తే సహించేది లేదని, ఆ అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని, రాష్ట్ర కమిషన్ స్థాయిలో కాకున్నా కోర్టు వరకు వెళ్లి పోరాడుతూ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. చాలా కార్యాలయాలలో అడిగిన సమాచారం ను అధికారులు కావాలని నిర్లక్ష్య ధోరణితో, కాలయాపన చేస్తూ, కొన్ని చోట్ల తప్పుడు సమాచారం,మరికొన్ని చోట్ల అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్లను అనుసరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గుజ్జుల రవి కుమార్,నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరేష్,మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి బీంరెడ్డి,ఉపాధ్యక్షులు పోల శేఖర్, కోశాధికారి శ్రీనివాస్,మహబూబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేష్,మండల రూరల్ అధ్యక్షులు ప్రసాద్,మహ్మద్ బాద్ మండల అధ్యక్షులు ముకుందా,అడ్డాకుల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కౌకుంట్ల మండల అధ్యక్షులు సంతోష్,మూసాపేట్ మండల అధ్యక్షులు గణేష్,ప్రధాన కార్యదర్శి మామిల్ల శ్రీనివాస్,కోశాధికారి నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగెరి మల్లేష్



మొయినాబాద్,మే 31 (నగర నిజం): భక్తులు దేవాలయాలను సందర్శించినప్పుడే మానవుడికి మనశాంతి, ప్రశాంతత లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగెరి మల్లేష్ అన్నారు. శనివారం మున్సివల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల సోమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని చిలుకూరు బాలాజీ శివాలయ వేధపండితులు సురేష్ స్వామి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. పలువురు వేదపండితులు పాల్గొని సురేష్ పూజారితో కలిసి వేదాలు వల్లిస్తు మంత్రో చరణాలతో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగెరి మల్లేష్, బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, వైసీపీ జిల్లా నాయకులు ముదిగొండ రాజయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ దైవ భక్తి భక్తులకు వరవశం అన్నారు. దేవాలయాన్ని సందర్శించి ప్రతి ఒక్కరికి మనశాంతి లభిస్తుందన్నారు. హిమాయత్నగర్ నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ ముదిగొండ జంగం యాదవ్ ఆధ్వర్యంలో ఆలయాన్ని వచ్చని మామిడాకుల తోరణాలు రంగురంగుల పూలతో అలంకరించారు. విచ్చేసిన భక్తులకు దర్శనం, అన్నప్రసాదం నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ జంగం యాదవ్, సభ్యులు శివరాజ్, క్లే గణేష్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల, మాజీ సర్పంచ్ మంగలి పెంటయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో అర్హులైన 41 మందికి సర్టిఫికెట్ల పంపిణీ




మొయినాబాద్,మే 31 (నగర నిజం): గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే అది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని చిన్నమంగళారం ఇందిరమ్మ ఇండ్ల చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగులవల్లి రాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో అర్హులైన 41 మందికి సర్టిఫికెట్లను పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాగులవల్లి రాములు ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమాలు అందుతున్నాయన్నారు. గత పదేళ్ల కాలంలో గ్రామాలు కుంటుపడి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. లబ్ధిదారులందరూ అధికారులు చూపుతున్న సూచనల మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్రెడ్డి, నరేష్, శ్రీకాంత్రెడ్డి, భిక్షపతి, వెంకట్రెడ్డి, గన్నేపాగ నర్సింగ్రావు, నాగేశ్వర్రావు, ఆంజనేయులుగౌడ్, నయిముద్దీన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫిల్డ్ అస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందిన ధనుంజయ్య కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం



కందుకూరు,మే 31(నగర నిజం) : జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫిల్డ్ అస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందిన కొత్తగూడ గ్రామానికి చెందిన పసులకాడి ధనుంజయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వార వచ్చిన లక్ష రూపాయల ఆర్థిక సాయంను కందుకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత శనివారం తన కార్యాలయంలో అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫిల్డ్ అస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందారు.వారి యొక్క సేవలు చాలా విలువైనవి ఎంపిడిఓ తెలిపారు.వారికి కేంద్ర ప్రభుత్వం ప్రమాద బీమా పథకం కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని,అట్టి పథకం యొక్క అమౌంట్ డిపాజిట్ పేపర్స్ మండల అభివృద్ధి అధికారి చేతుల మీదుగా ధనంజయ్య భార్య జ్యోతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ తాజా మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి,ఎపిఓ రవీందర్ రెడ్డి,ఎంపిఓ గీత,కందుకూరు మండల జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు తిరుపతిరావు, బొక్క బాల్ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# రేపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ




నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం జూన్ 1తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా పార్టీ కార్యాలయంలో పాటు నియోజకవర్గంలో మున్సిపాలిటీలు పట్టణాలు మండలాల్లో జాతీయ జెండాను మరియు పార్టీ పథకాన్ని ఎగరవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపుమేరకు అదేవిధంగా కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు భీరం. హర్షవర్ధన్ రెడ్డి పిలుపు మేరకు కొల్లాపూర్ నియోజక వర్గంలో అన్ని మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాలు ఎగురవేసి మరియు మన పార్టీ జెండాను ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవాలని కేటీఆర్ మరియు హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో కొల్లాపూర్ నియోజక వర్గ ఏడు మండలాల ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 14 సంవత్సరాల అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సారథ్యంలో సాధించిన, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి గారి పిలుపు మేరకు కొల్లాపూర్ నియోజక వర్గ ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ ఆవిర్భావ దినోత్సవం రంగ రంగ వైభవంగా జరుపుకోవాలని మీకు మరిమరి విజ్ఞప్తి చేస్తూ, కొల్లాపూర్ మండల ప్రజలు భీరం. హర్షవర్ధన్ రెడ్డి గారి ఇంటిదగ్గర పార్టీ ఆఫీసులో జూన్ రెండవ తేదీన జరుగు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా మనవి.

# తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్‌ని కలిసిన దళిత సంఘాల నాయకులు కొరిపల్లి శ్రీనివాస్.

- దళితవాడలనుగ్రామపంచాయతీలు గా ఏర్పాటు చేయాలి
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డిమాండ్.





ఖమ్మం: మే 31, ( నగర నిజం బ్యూరో ): ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలబోకే ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన దళిత వాడలను గుర్తించి 400 నుండి 500 ఉన్న దళితవాడలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం గిరిజన తండాలనుగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 400 నుండి 500 వరకు నివసిస్తున్న దళితవాడల ప్రజలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాకు రావలసిన ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మాకు కేటాయించాలని మా నిధులు దుర్వినియోగం కాకుండా మా నిధులు మా దళిత వాడల అభివృద్ధి కిఉపయోగపడే లా చొరవ చూపాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్క మూడు సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగందుల శ్రీనివాస్ రామ్ దాసు డేవిడ్ రాజు రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ అన్నదానం





ఖమ్మం: మే 31, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : హీరో కృష్ణ 83వ జయంతి సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో దాసరి ఫౌండేషన్ శ్రీ దుర్గాభవాని వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు , ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ సాహసానికి మారుపేరు సంచలనానికి ఇంటిపేరు మానవత్వానికి మరో పేరు అయిన సూపర్ స్టార్ కృష్ణ ఎంతోమంది అభిమానించే నటుడుగా పేరు ప్రఖ్యాతులు గాయించి అభిమాన గుండెలో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడని కొనియాడారు . అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు , జిల్లా సహాయ కార్యదర్శి జి.సుధాకర్ , యాసం శివ , నంద్యాల నరసింహారావు మునగాల ఉదయ , శ్రీనివాస్ పిట్టల కృష్ సాయి సునీల్ సంతోష్ , పులిపాటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# తూప్రాన్ విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో ఈ.రామిరెడ్డి పదవి విరమణ కార్యక్రమం






మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: ఈ రామిరెడ్డి ఎల్డిసి జాయిన్ అయ్యి ప్రస్తుతం జే ఏ ఓ గా డిపార్ట్మెంట్ కు ఐయన్‌టియుసి 327 యూనియన్ కు ఎనలేని సేవలు అందించి రిటైర్మెంట్ అయినందున డివిజన్ విద్యుత్ కార్యాలయ సిబ్బంది శాలువాతో, పూలమాలతో సన్మానించిన విద్యుత్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ప్రెసిడెంట్ ఉప్పర నర్సింగం, సర్కిల్ ట్రెజరర్ నస్కంటి యాదగిరి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, డివిజన్ ట్రెజరర్ షాదుల్ హుస్సేన్, మరియు కార్మికులు,నాయకులు పాల్గొనడం జరిగింది. మనోహరాబాద్ ఫోర్ మెన్ శ్రీశైలం, రాంచంద్రం, రాజ్ కుమార్, మల్లేశం గౌడ్ ,సురేష్ మల్లేశం ,భాగ్యరాజ్ ,ఖాజా , తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం





కర్మన్ ఘాట్ మే 31 (నగర నిజం)..ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం నూతన పాలకవర్గం కొలువు తీరింది. నూతన సభ్యుల తో ఆలయ కార్య నిర్వాహణాధికారి లావణ్య సభ్యుల తో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి క్యాంపియన్ కమిటీ చైర్మన్, ఎల్బినగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ హాజరయ్యారు. ఆలయానికి ఉన్న పవిత్రతలను కాపాడుతూ డైరెక్టర్లు ముందుకు వెళ్లాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నూతన పాలకవర్గం తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆలయానికి సంబంధించిన భూములను కాపాడాలని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్లు,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

1 ఆదివారం,జూన్,2025

# మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ఎస్సీ యేసయ్య పదవి విరమణ.





నర్సాపూర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి చేకూర్తి లక్ష్మారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివ గౌడ్మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా శాలువాతో సన్మానించి, అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా ఇరిగేషన్ ఎస్సీ యేసయ్య పదవి విరమణ లో పాల్గొని శాలువాతో సన్మానించి, పదవి విరమణ సహజమని మీడియాతో తెలిపారు. వారితోపాటు నర్సాపూర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే చేకుర్తి లక్ష్మారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, బీసీ జనరల్ సెక్రెటరీ, కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షులు శివ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

- బిజెపి నాయకుడు జొన్నాడ యాదయ్య ముదిరాజ్





మొయినాబాద్ మున్సిపాలిటీ మే 31 ( నగర నిజం ) మండల పరిధిలోని చిలుకూరు లో సక్సెస్ షోటోకాన్ కరాటే అకాడమీ లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఇవ్వడం జరిగింది. కరాటే జీవిత నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనం ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం కరాటే సాధన వల్ల శరీర బలం మనస్థైర్యం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చెందుతుంది కరాటే వల్ల ధైర్యం, ఆత్మ నియంత్రణ, ఆత్మ రక్షణ నైపుణ్యాలు మెరుగవుతాయి అని గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు వివరించారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ బిజెపి జొన్నాడ యాదయ్య ముదిరాజ్, పాత్రికేయుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి,ఉరడి రాజు ముదిరాజ్, కరాటే బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో దీక్షిత్, విష్ణువర్ధన్, ఆదిత్య మాస్టర్స్ ల విద్యార్థులు పాల్గొని బెల్టులు సర్టిఫికెట్లు పొందారు.






# పోలీస్ శాఖకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి ఉదయ్ కుమార్ రెడ్డి

- ఐ జి. చంద్రశేఖర్ రెడ్డి
- జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సేవలు అమోఘం
- ఎంపీ రఘు నందన్ రావు
- మెదక్ జిల్లా కు ఎస్పీ సేవలు మరువలేనివి
- శాసన సభ్యులు రోహిత్ రావు
- ఉత్తమ సేవలు అందించారు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ సేవలు అమోఘమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.
- జిల్లా ఎస్పీ పదవీ విరమణ సమావేశం ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో నిర్వహణ .








మెదక్ బ్యూరో/ నగర నిజం: ఈ కార్యక్రమానికి తెలంగాణ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా న్యాయమూర్తి నీలిమ,ఎంపీ రఘు నందన్ రావు,స్థానిక శాసనసభ్యులు రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐ జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థకు వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఎంతో అంకిత భావంతో,క్రమ శిక్షణ తో ఉద్యోగాన్ని నిర్వహించాడన్నారు.ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అమోఘమైన సేవలు అందించాలని గుర్తు చేశారు. బాధ్యత తో పోలీస్ ఉంద్యోగాన్ని నిర్వర్తించారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గా సేవలు మరువలేనివి అన్నారు. జిల్లా ప్రజలు ఎప్పటికీ సేవలు మర్చిపోరని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉత్తమ సేవలందించారని, చాలా కార్యక్రమాల్లో, కలెక్టర్ ,ఎస్పీ కలసి పనిచేసినట్టు తెలిపారు.జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది సర్వసాధారణమని, రిటర్మెంట్ తర్వాత ఉత్తమ ఆరోగ్యకరమైన జీవితం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయనికి పెద్ద పీట

- ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందాలి
- రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- కలెక్టర్లు వెళ్లి రైతులు కలుస్తున్నారు
- ఎరువుల కొరత లేదు
- 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి
- ప్రజల జీవన విధానం లో మార్పు ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- భూ భారతి చట్టం పేదల చుట్టం
- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.






మెదక్ బ్యూరో/ నగర నిజం:సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగారెడ్డి క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహీం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయం ,ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు పై మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు. తెలంగాణా రాష్ట్రం దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు.ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సన్నారకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి మరింత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అదనంగా 20% శాతం ఇండ్లు ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు.అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు.సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భూ భారతి చట్టం తో రైతులు కార్యాలయ చుట్టూ ,కోర్టు ల చుట్టూ తిరిగే అవకాశం లేదన్నారు.గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి చెత్త నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు.తాగునీటి ఇబ్బందులు లేకుండా కరెంటు సమస్య రాకుండా చూడాలని అధికారం ఆదేశించారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండ చుడలని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం లో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలు పూర్తిగా కొనుగోలు చేయాలని, పాఠశాలకు పున: ప్రారంభం లో పాఠశాలలు పరిశుభ్రం చేయాలని సరిపడా సిబ్బంది ఉన్నారా లేదా అని అధికారులు దృష్టి సారించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై ఏప్రిల్ మాసం నుండి ప్రత్యేక కార్యాచరణను రెవెన్యూ సిబ్బందితో అమలు చేస్తున్న మన్నారు.సంగారెడ్డి జిల్లాలో 218 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేశామని. ఈ 218 ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇప్పటికే 127 కేంద్రాల్లో దాన్యం సేకరణ పూర్తయిన తెలిపారు. ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేశామన్నారు. అనుకోకుండా వచ్చిన వర్షానికి కొంత ధాన్యం తడిసిందని తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు మాట్లాడి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో చాకచక్యంగా ఉంటూ నిర్మాణాలను పరిశీలిస్తున్నమన్నారు. నిర్మాణాలు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక చట్టం భూభారతి కొండాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఇప్పటివరకు 1718 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు.విత్తనాలు ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 29,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. చేసామన్నారు. 555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపులు చేశామని 69,800 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని,236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది సన్న వడ్లకు బోనస్ మంజూరుచేశామన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అగ్రికల్చర్, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు సరిపడే అందుబాటులో పెట్టుకొని రైతు వేదికల వద్దకు రైతులను పిలిపించి టోకెన్ నెంబర్లు ద్వారా అంద చేసేలా చర్యలు తీసుకుంటూ రమ్మన్నారుమెదక్ జిల్లాలో వర్షాకాలం ప్రణాళికపటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, ద్వారా కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 3 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా,419 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 03 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.700 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు సిద్దిపేట జిల్లాకు మంజూరైన వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లో టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహీం, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.



(నగర నిజం ) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శ్రీ మాణిక్ ప్రభు వీధి హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా ఓంకారం గణపతి మంత్రం గౌరీ మంత్రం గాయత్రి మంత్రం మహా మృత్యుంజయ మంత్రం లింగాష్టకం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠస్తోత్రం హనుమాన్ ప్రార్థన శ్రీరామ ప్రార్థన హనుమాన్ చాలీసా పారాయణం భజన కార్యక్రమం హిందూ ధర్మంపై చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు రావడం జరిగినది జహీరాబాద్ శివశక్తి మండల అధ్యక్షులు వై సంగమేశ్వర అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగినది సలహాదారు నర్సింలు గారు నాగరాజు గారు కాలనీ మహిళలు పిల్లలు పాల్గొనడం జరిగినది.

# శ్రీ శ్రీ శ్రీ వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది




(నగర నిజం) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గాన్ని మండల క్రమశిక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ పాటిల్, సిద్దన్న పటేల్, బస్వరాజ్ పటేల్, సుభాష్ పాటిల్, కేదరినాథ్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,మండల వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడిగా రాయికోడ్ గ్రామంకు చెందిన గండ్ల శివకుమార్, అధ్యక్షుడిగా పి.సంగమేశ్వర్ పాటిల్(మహ్మదాపూర్), ఉపాధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్(చెర్ల రాయిపల్లి),ప్రధాన కార్యదర్శి గా ఎం.సంగమేశ్వర్(పంపాడ్), కార్యదర్శిగా ఎం.సంగయ్య స్వామి(ధర్మపూర్), కోశాధికారిగా బస్‌లింగప్పా(పిప్పడ్ పల్లి), మండల యూత్ అధ్యక్షుడిగా మొట్ల కుంట సంగమేశ్వర్(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా షెట్కార్ రాజు(నల్లంపల్లి), మండల ధార్మిక ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బిరాద్దార్ హన్మంత్ రావు పటేల్(ధర్మపూర్),కార్యదర్శిగా హరి నేత్రయ్యస్వామి(సిరూర్),ఉప కార్యదర్శిగా ఏ.బస్వరాజ్(ఇటికేపల్లి)ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలవీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం

- మంత్రి కొండా సురేఖ
- దేశంలోనే మొదట సారి డ్రోన్ ల పంపిణీ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



మెదక్ బ్యూరో/నగర నిజం శనివారం , సంగారెడ్డి జిల్లా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.దేశంలోనే మొదటి సారి గా డ్రోన్ ల పంపిణీ చేయడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.నమో డ్రోన్ దీదీ కార్యక్రమంలో భాగంగా 11 మండలాల నుంచి 57 మంది శిక్షణ నిర్వహించగా అందులో మొదటి సారిగా 26 మంది డ్రోన్ లు అందిస్తున్నామన్నారు. రెండో విడత మిగతా వారికి డ్రోన్ లు అందిస్తామని తెలిపారు.డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహల్య భాయ్ జయంతి ర్యాలీలో పాల్గొన్న ఈటెల రాజేందర్



మేడిపల్లి,మే31(నగరనిజం):అహల్య భాయ్ జయంతి ఉత్సవాల సందర్భంగా, బోడుప్పల్ నగర బిజెపి ఈస్ట్ వెస్ట్ అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హాజరై వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి మురళిధర్ గౌడ్, అహల్య భాయ్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వినర్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, రాష్ట్ర బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి, రాసాల నర్సింగ్ రావు, జెనిగే వెంకటేష్,సంధ్య రెడ్డి, ఏనుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన కూకట్పల్లి జర్నలిస్టులు






కూకట్ పల్లి: మే 31,(నగర నిజం ప్రతినిధి) : తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. "తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు "నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కష్ట ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలు గడుస్తున్న వరి ధాన్యం కొనుగోలుకు నిర్లక్ష్యం ఎందుకు




- కొనుగోలు ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొనాల్సిందే
- భారీ ఎత్తు ధర్నాకు దిగిన రైతులు

వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 1 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) పానుగల్, ఎలాంటి షరతులు లేకుండా తడిసిన వరి ధాన్యాన్ని రైతు కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి మొలుకెత్తుతున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొల్లాపూర్ బిజెపి తాలూకా కోకన్వీనర్ సంఘన మౌని అన్వేష్ అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. శనివారం వనపర్తి జిల్లా పానగల్ మండలం కేతపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాల వద్ద రెండు నెలలుగా ఉన్న వరి ధాన్యాన్ని గ్రామ రైతులతో కలిసి మహిళలు మరియు బిజెపి నాయకులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.. రవాణా సౌకర్యం కల్పించడం లో ఎందుకు ఆలస్యం అవుతు%శీ%దని ప్రశ్నించారు. గ్రామాలలో కళ్ళల్లో ఉన్న వడ్లను తక్షణమే కోలవాలి. తరుగు తీసే ప్రసక్తే లేదు అని అన్నారు. కడుపుకు అన్నం పెడుతున్న రైతుకి సున్నం పెడుతున్నారని అన్నారు. రైతులు కడుపు కాలి ధర్నా లు చేస్తున్న ఎందుకు స్పందించట్లేదనీ చాలా వరకు దళారులు చేతివాటం చూపిస్తున్నారని క్షేత్రస్థాయి పర్యవేక్షణ చెయ్యవలసిన అధికారులు సమన్వయ%శీ% తో రైతులకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వడ్ల కొనుగోలు విషయంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ధర్నా స్థలానికి ఉమ్మడి డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ సభ్యులు రామకృష్ణ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రమేష్, మండల నాయకులు రవి, చందు గౌడ్, మరియు గ్రామ రైతులు మహిళలు ధర్నాలో పాల్గొన్నారు..

# శ్రీ రాముడి కృపతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- ఎన్ఆర్ఐలతో కలిసి టెక్సాస్ లోనీ ప్రముఖ ఆలయం కార్యసిద్ధి హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన
- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి...



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 31 ::తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బీఆర్ఎస్ యుఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో డల్లాస్ నగరంలో జరగనున్న సభలో పాల్గొనేందుకు అమెరికాలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటిస్తున్నారు.శనివారం రోజు టెక్సాస్ రాష్ట్రంలోని కార్యసిద్ధి హనుమాన్ దేవాలయాన్ని స్థానిక ఎన్నారైలు మరియు మాజీ కార్పొరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మరియు పైలెట్ రోహిత్ రెడ్డి బావ నవీన్ రెడ్డితో కలిసి సందర్శించారు. కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక ఎన్నారై నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముని కృపతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మళ్లీ వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నారై ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందలి.

- రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ.
- ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట.
- కలెక్టర్లు వెళ్లి రైతులు కలుస్తున్నారు.
- ఎరువుల కొరత లేదు.
- 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి.
- ప్రజల జీవన విధానం లో మార్పు ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- భూ భారతి చట్టం పేదల చుట్టం.
- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు.
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- సమీక్షలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ వెల్లడి.




( నగర నిజం ) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగారెడ్డి క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయ%శీ%,ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు పై మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు. దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సన్నారకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి పరిత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3500 ఇండ్లు అదనంగా 20% ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు. అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు.వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భూ భారతి చట్టం తో రైతులు కార్యాలయ చుట్టూ ,కోర్టు ల చుట్టూ తిరిగే అవకాశం లేదన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి చెత్త నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా కరెంటు సమస్య రాకుండా చూడాలని అధికారం ఆదేశించారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండ చుడలని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తిగా కొనుగోలు చేయాలని, పాఠశాలకు పున: ప్రారంభం లో పాఠశాల పరిశుభ్రం చేయాలని సరిపడా సిబ్బంది ఉన్నారా లేదా అని అధికారులు దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లో టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా గందరయ్య చైర్మన్ అంజయ్య అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో ద్విచక్ర వాహన చోరీ, పోలీసులకు పిర్యాదు చేసిన బాధితులు ఎర్ర యాకన్న.




కూకట్పల్లి మే 31,(నగర నిజం ప్రతినిధి) :జగద్గిరిగుట్ట మే,29 పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కాలనీలో నివాసముంటున్న ఎర్ర యాకన్న తన స్వంత స్పెండర్ బైక్‌ను (నంబర్ 7750) మే 28వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో రాజీవ్ గృహ కల్ప 22వ బ్లాక్ సమీపంలోని పార్కింగ్ ప్రదేశంలో ఉంచి ఇంటికి వెళ్లారు. 29వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో బయటకు వచ్చి బైక్ కోసం వెతికినప్పటికీ అది కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారిని ప్రశ్నించారు. అయితే ఎవ్వరూ బైక్ ఎవరు తీసుకెళ్లారన్న దానిపై సమాచారం ఇవ్వలేకపోయారని తెలిపారు.దీంతో యాకన్న దయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించగా, వారి సూచన మేరకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బైక్ ఆచూకీ కోసం యాకన్న ప్రజలను కోరుతూ మాట్లాడుతూ నా ద్విచక్ర వాహనం కనిపించిన చోట ఎవరికైనా ఏమైనా సమాచారం ఉంటే దయచేసి నన్ను 93926 04041 నంబర్‌లో సంప్రదించండి. విలువైన సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం అందజేస్తాను" అని తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,500074,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

1 ఆదివారం,జూన్,2025

# లోక్ అదాలత్‌తో కేసులను రాజిమార్గం


• ఆత్మకూర్ ఎస్ ఐ వి నరేందర్




వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 1 ఆత్మకూరు మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, జూన్ 14వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంటుంది. కాబట్టి మీ మీద కానీ, లేదా మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకునేందుకు అవకాశం సతిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై నరేందర్ తెలిపారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 01 నుండి జూన్ 14 వరకు సంబంధిత పోలీసు స్టేషన్ నీ సంప్రదించినట్లయితే అట్టి వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుననీ అన్నారు.రాజీ పడే కేసుల వివరాలు1. యాక్సిడెంట్ కేసులు, 2. కొట్టుకున్న కేసులు, 3.చీటింగ్ కేసులు, 4.చిట్ పన్డ్ కేసులు, 5. భూతగాదాలు కు సంబంధించిన కేసులు, 6. వివాహ బంధానికి సంబంధించిన కేసులు, 7. చిన్న చిన్న దొంగతనం కేసులు మొదలైనవి, 8. అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు), 9. పేకాట కేసులు, 10. లాక్డౌన్ కేసులు, 11. ట్రాఫిక్ రిలేటెడ్ కేసెస్, 12. ఫ్యామిలీ మ్యాటర్స్, 13. గుట్కా కేసులు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరనీ ఆత్మకూర్ ఎస్సై వి నరేందర్ తెలిపారు.

# బిఆర్ఎస్ నేతపై కాంగ్రెస్ నేతల దాడి







ములుగు:- సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు ఏనుగు గోపాల్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నేత వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, అతని తమ్ముడు ఏనుగు జగ్గం రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, కలిసి దాడి చేసినట్లుగా. ఏనుగు గోపాల్ రెడ్డి అన్న అరవింద్ రెడ్డి, ములుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు, దాడికి గల కారణాలు ఏనుగు గోపాల్ రెడ్డి తన పొలానికి శనివారం రోజు సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించడానికి కపిల్ అను వ్యక్తి తో కలిసి నిర్మాణం కి సంబంధించిన కొలతలు తీస్తుండగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి వచ్చి ఏనుగు గోపాల్ రెడ్డి తో ఫ్రీ కాస్ట్ వాల్ వెయ్యవద్దని వాగ్వాదాన్ని దిగి తన సోదరుడు కుమారుడిని పిలిపించుకుని ఏనుగు గోపాల్ రెడ్డి పైన ఫ్రీ కాస్ట్ వేయడానికి వచ్చిన కపిల్ అనే వ్యక్తి పైన ముక్కుమ్మడిగా దాడి చేశారని దీనితో గోపాల్ రెడ్డి తీవ్ర అస్తవ్యస్తానికి గురి కావడంతో దగ్గర్లోని ఆర్వీఎం ఆస్పత్రిలో మెడికల్ చెక్ అప్ చేయించుకున్నట్లు తెలిపారు తదుపరి చాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో ప్రస్తుతం ఏనుగు గోపాల్ రెడ్డి మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఏనుగు అరవింద్ రెడ్డి పత్రిక ముఖంగా తెలిపారు.

# వెదురుచెట్ల పెంపకంతో పర్యావరణానికి మేలు





• రైతు సంక్షేమ అనుబంధ రంగాల రాష్ట్ర అధ్యక్షుడు కొలగాని హరికృష్ణ

మేడిపల్లి,మే31(నగరనిజం):వెదురు చెట్లు రైతులకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి అని,వాటి ఉపయోగాలు,సాగు పద్ధతులు,ఆదాయ,వ్యయాల గురించి వివరంగా తెలియజేడానికి రైతు సంక్షేమ సేవాసంఘంఅనుబంధరంగాల రాష్ట్ర అధ్యక్షులు కొలగాని హరి కృష్ణ ప్రత్యేకంగా తెలిపారు.రైతులు వెదురు చెట్లు పెంచడంవల్ల,వెదురు చెట్లు రైతులకు అనేక విధాలుగాఉపయోగపడతాయి.వెదురు సాగుకు తక్కువ పెట్టుబడి సరిపోతుంది. ఒకసారి నాటితే దాదాపు 50 సంవత్సరాల వరకు దిగుబడిని పొందవచ్చు.వెదురు చెట్లకు నీటి అవసరం తక్కువ. ముఖ్యంగా వర్షాలు లేని కాలంలో కూడా తక్కువ నీటితో బతకగలవు.

• **నేల సంరక్షణ:**
వెదురు వేర్లు నేల కోతను తగ్గిస్తాయి, నేలను సారవంతం చేస్తాయి. ఇది నేల ఆరోగ్యాన్నిమెరుగుపరుస్తుంది.

• **వాతావరణపరిస్థితులనిరోధకత:**
విపరీత వాతావరణ పరిస్థితులను తట్టుకునే శక్తి వెదురుకు ఉంది.చీడపీడల బెడద తక్కువ.వెదురు పంటకు చీడపీడల బెడద తక్కువగా ఉంటుంది.కాబట్టి పురుగుమందులు,ఎరువుల వాడకంతగ్గుతుంది.ప్రత్యామ్నాయపంట: వరి, పత్తి వంటి సంప్రదాయ పంటల స్థానంలో వెదురును సాగు చేయడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. వెదురుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. పేపర్ మిల్లులు, నిర్మాణ రంగం, చేతివృత్తుల వారు వెదురును కొనుగోలు చేస్తారు.ఇతర పంటలతో కలిపి సాగు చేయవచ్చు. వెదురు చెట్ల మధ్య తక్కువ ఎత్తులో పెరిగే పసుపు, అల్లం, మిరప, టమోటా, పుచ్చకాయ వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చు.పర్యావరణానికి వెదురు గొప్ప సహకారి. కార్బన్ సంగ్రహణ: వెదురు అత్యంత వేగంగా పెరిగే మొక్కలలో ఒకటి. ఇది సాధారణ చెట్ల కంటే ఎక్కువ కార్బన్ డయాక్సైడ్‌నుగ్రహించి,ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది, వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది.

• **నేల కోత నివారణ:**
వెదురు వేర్లు నేలను గట్టిగా పట్టుకుని ఉంటాయి, ఇది నేల కోతను నివారించడంలో సహాయపడుతుంది.జీవవైవిధ్యాన్ని పెంపొందించడం, వెదురు అడవులు వివిధ రకాల జంతువులకు, పక్షులకు ఆవాసాన్నిఅందిస్తాయి.పర్యావరణ అనుకూల ఉత్పత్తులు ప్లాస్టిక్,చెక్కకుప్రత్యామ్నాయంగా వెదురు ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల సహజ వనరుల సంరక్షణకు దోహదపడుతుంది.నీటి సంరక్షణలో, వెదురు భూగర్భజలాలను రీఛార్జ్ చేయడంలోసహాయపడుతుంది.వెదురురకాలు,ప్రపంచవ్యాప్తంగా వెదురులో 1500 పైగా రకాలుఉన్నాయి.భారతదేశంలో 136 రకాలు ఉన్నాయి. కొన్ని సాధారణ రకాలు వాటి ఉపయోగాలు,బల్కోవ ఇది అత్యంత వేగంగా పెరిగే రకం. నిర్మాణ పనులకు, అగరబత్తుల కర్రల తయారీకి, ఫర్నిచర్ తయారీకి అనుకూలం.న్యూటన్ ఇది కూడా బలంగా ఉండే వెదురు రకం, నిర్మాణాలకు, చేతివృత్తుల వారికి ఉపయోగపడుతుంది.బాంబుసా రకం కూడా నిర్మాణ పనులకు, పేపర్ తయారీకి అనుకూలం.పాలిమర్ఫా ఈ రకం బలంగా ఉంటుంది, గట్టి వెదురు అవసరమయ్యే పనులకుఉపయోగిస్తారు.కిమోనో ఇది అందమైన బంగారు రంగు వెదురు, అలంకరణకు, తోటపనికిఉపయోగిస్తారు.బురిఫెరా ఇది కూడా నిర్మాణ పనులకు, ఫర్నిచర్‌కు మంచిది.ఇళ్లు,నిచ్చెనలు, బల్లలు,కుర్చీలు,బుట్టలు, తట్టలు వంటి వస్తువుల తయారీకి,కాగితం తయారీ, బయోమాస్ ఇంధనం, బొగ్గు తయారీ.

• **ఆహారం:**
కొన్ని రకాల వెదురు చిగుళ్లను ఊరగాయలుగా లేదా కూరగాయలుగా ఉపయోగిస్తారు.

• **వైద్యం:**
వెదురు చిగుళ్ళ కషాయం కఫం, రక్తదోషం, మూలవ్యాధి, మధుమేహం వంటి వ్యాధులకు ఉపయోగిస్తారు.

• **చేతివృత్తులు:**
అలంకరణ వస్తువులు, సంగీత పరికరాలు, బొమ్మల తయారీ. వస్త్ర పరిశ్రమ,వెదురు నుండి బట్టలు కూడా తయారు చేస్తున్నారు.వెదురుచెట్ల సాగు సులభం,కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.నేల ఎంపిక: ఇసుకతో కూడిన బంకమన్ను, ఎర్రనేలలు, నల్లరేగడి నేలలు వెదురు సాగుకు అనుకూలం. నేలలో పి హెచ్ విలువ 6.5 నుండి 7.5 వరకు ఉండాలి. చౌడు,ఆమ్ల నేలలు పనికిరావు.

• **మొక్కల ఎంపిక:**
మంచి నాణ్యత గల వెదురు మొక్కలను నర్సరీల నుండి ఎంచుకోవాలి.

• **నాటడం:**
బ్లాక్ ప్లాంటేషన్: ఎకరానికి 160 మొక్కలు నాటవచ్చు (సుమారు 16.5 అడుగుల 13 అడుగుల దూరం).బౌండరీ ప్లాంటేషన్: పొలం చుట్టూ గట్లపై ఎకరానికి 130 మొక్కలు నాటుకోవచ్చు. రెండు అడుగుల వరకు మంచి మట్టి ఉంటే వెదురు బాగా పెరుగుతుంది. నీరు త్రాగడం: మొదటి ఏడాది మొక్కలు వేరూనుకొనే వరకు కొంచెం జాగ్రత్తగా చూసుకోవాలి. ఆ తర్వాత పెద్దగా నీటి అవసరం ఉండదు. వర్షాభావ పరిస్థితుల్లో నీరు అందించాలి.

• **ఎరువులు:**
వెదురుకు నిరంతరంగా పోషకాలు అవసరం. ఏటా (పశువుల ఎరువు)ను మొక్కల చుట్టూ వేయాలి. కోత: వెదురు మొక్కలు నాటిన 5-6 సంవత్సరాల నుండి కోతకు వస్తాయి. ఏటా దిగుబడిని పొందవచ్చు.ఖర్చు మరియు ఆదాయంవెదురు సాగులో ఖర్చు మరియు ఆదాయం రకం, నేల మరియు సాగు పద్ధతిని బట్టి మారుతుంది.

• **ఖర్చు:**
బ్లాక్ ప్లాంటేషన్ పద్ధతిలో వెదురు సాగుకు ఎకరానికి సుమారు రూ. 40,000 వరకు ఖర్చవుతుంది.ప్రభుత్వ రాయితీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఉదాహరణకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు సాగుపై 50% వరకు సబ్సిడీని అందిస్తాయి.మొదటి సంవత్సరం సబ్సిడీ రూ. 10,000, రెండో సంవత్సరం రూ. 6,000, మూడో సంవత్సరం రూ. 4,000 వరకు ఉంటుంది.తొలి ఏడాది తర్వాత పెట్టుబడి చాలా తక్కువగా ఉంటుంది.

• **ఆదాయం:**
వెదురు మొక్కలు నాటిన 5 సంవత్సరాల నుండి దిగుబడిని ఇస్తాయి.ఏటా ఎకరానికి 10 నుండి 14 టన్నుల దిగుబడి వస్తుంది. కొన్ని లాభదాయక రకాలు 20 టన్నుల వరకు కూడా దిగుబడినిస్తాయి.ప్రస్తుతం టన్నుకు సుమారు రూ. 27,000 ధర పలుకుతోంది.దీని ప్రకారం, ఒక ఎకరానికి ఏటా రూ. 2.7 లక్షల నుండి రూ. 3.7 లక్షల వరకు స్థూల ఆదాయం పొందవచ్చు.సాగు ఖర్చులు తక్కువగా ఉండటం వల్ల నికర ఆదాయం అధికంగా ఉంటుంది.ఒకసారి నాటితే 50 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది కాబట్టి దీర్ఘకాలిక ఆదాయానికి ఇది మంచి ఎంపిక.ముఖ్యంగా, వెదురు సాగు తక్కువ శ్రమతో, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు అందించే ఒక మంచి ప్రత్యామ్నాయ పంట. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా ఉండటంతో రైతులు దీనిని పరిశీలించవచ్చు అని రైతు సంక్షేమ సేవా సంఘం అనుబంధరంగాల రాష్ట్ర అధ్యక్షులు కొలగాని హరి కృష్ణ రైతులకు తెలియజేయుచున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తన్నీరు హరీష్ రావు






కుకునూరు పల్లి మండలం, మే,31,(నగర నిజం): మండల కేంద్రంలోని గౌడ సంఘం నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం మహోత్సవానికి హాజరైనటువంటి మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విచ్చేసి విగ్రహ ప్రతిష్ట కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రాలతో హరీష్ రావు తో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో తన్నీరు హరీష్ రావుకు మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లం ఐలయ్య ముదిరాజ్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, నూనె కుమార్ యాదవ్, దేవీ రవీందర్, కో ఆప్షన్ అజీముద్దీన్, సూరి, కిరణ్ చారి ,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ,గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ వేడుకులు





హయత్‌నగర్ /నగరనిజం ,(మే 31):ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమార్ ఖాన్ గూడ (సంఘీనగర్ ) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, శివ నందీశ్వర,వినాయక,సుబ్రహ్మణ్య,నవగ్రహ, నాగదేవత, ద్వజస్తంభ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల అధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మహోత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత దన్ రాజ్ గౌడ్, హయత్ నగర్ మాజీ ఎంపీపీ మల్ రెడ్డి యాదిరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే తనయుడు రాష్ట్ర యువనాయకులు మల్ రెడ్డి అబిషెక్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి నోముల దయానంద్ గౌడ్,హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అలయ దర్మకర్తలు కె.శివారెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్ బల్వంత్ రెడ్డి, అంజయ్య, బి.శేఖర్,కె అనిల్ కుమార్, ఎన్ ప్రభాకర్, ఎన్.విమలాకర్, తదితరులు పాల్గొన్నారు.








# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న

## రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్, తుర్కయంజాల్ వ్యవసాయ సహకారం సంఘం బ్యాంక్ డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి



తుర్కయంజాల్ / నగరనిజం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమార్ ఖాన్ గూడ (సంఘీనగర్ ) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, శివ నందీశ్వర,వినాయక,సుబ్రహ్మణ్య,నవగ్రహ, నాగదేవత, ద్వజస్తంభ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్, తుర్కయంజాల్ వ్యవసాయ సహకారం సంఘం బ్యాంక్ డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా పాల్గొని స్వామి వారిని దర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో, సిరి సంపదలతో సజీవంగా ఉండాలని ఆకాంక్షించారు.రైతులు తమ పంటలు పండించుకొని సిరి సంపదలతో జీవించాలి అని, రైతు రాజ్యం రావాలని కోరారు. అలాగే, సమాజంలో ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని, మన సంప్రదాయాలను గౌరవిస్తూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# "వికసిత కృషి సంకల్ప అభియాన్"పై అవగాహన సదుస్సు





రంగారెడ్డి జిల్లా /నగరనిజం : వ్యవసాయరంగం పునరుజ్జీవానికి పునాది వేస్తూ, "వికసిత కృషి సంకల్ప అభియాన్"పై అవగాహన కార్యక్రమం ఈనెల 31న రైతు వేదికలో ఘనంగా నిర్వహించబడింది. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) రంగారెడ్డి జిల్లా, కేంద్రీయ మట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పమీనా, చన్వెల్లి, కనకమామిడి, చిల్కూర్, అజీజ్ నగర్, ఎన్కెపల్లి, చండిప్ప, పర్వేద, ఎల్వర్తి గ్రామాల రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 1241 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, అధునాతన పంట విధానాలు, టోటల సాగు సాంకేతికతలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు , ఆటోమేషన్ వంటివి పరిచయం చేసి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల సమర్థ వినియోగం, పంట ఆరోగ్యంపై నిఘా, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలపై వివరాలు వెల్లడించగా, శాస్త్రవేత్తలు రైతులకు కీలక సలహాలు అందించారు.రైతుల పొలాల నుంచి మట్టినమూనాలు సేకరించి శాస్త్రీయంగా విశ్లేషణ జరిపి, సరైన ఎరువుల వినియోగం కోసం సిఫార్సులు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా మట్టి ఆరోగ్యం, దిగుబడి పెరుగుదల వంటి అంశాలకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పశువుల ఆరోగ్య నిర్వహణ, సాధారణ వ్యాధులు, నిరోధక చర్యలు, పోషకాహార గల మేత పంటలు, మెరుగైన గడ్డి జాతులపై కూడా అవగాహన కల్పించబడింది. రైతులకు ఆర్థిక సహాయం, సబ్సిడీలు, సాంకేతిక మద్దతు పొందడం, వినియోగం పై దశలవారీ సూచనలు అందించబడ్డాయి.డా. చంద్రకాంత్ ఎం.హెచ్, డా. ప్రియా, డా. డి. సుధీర్, డా. శ్రీకృష్ణ, డా. దిలీప్, డా. వీర్ గౌతమ్ చౌహాన్, వ్యవసాయ అధికారి వెంకటేష్, శంకర్ లాల్, వ్యవసాయ విస్తరణ అధికారులు గీత, మనీషా, ఉద్యానవన అధికారి గీత కృష్ణ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. వీరి సమర్థత, శ్రమతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగి, రైతుల సాంకేతిక



సామర్థ్యాన్ని పెంచే దిశగా కీలక అడుగు పడింది.గ్రామీణ వ్యవసాయ పునరుజ్జీవనం, రైతుల ఆదాయ వృద్ధి, సాంకేతికంగా ముందడుగు వేసే వ్యవసాయ సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం బలమైన మద్దతుగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.





# వి స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో వి స్పోర్ట్స్ ఇంటర్నల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ 2025 బహుమతుల ప్రధానం





నాగోల్/నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ వి స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో వి స్పోర్ట్స్ ఇంటర్నల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ 2025 సీజన్ 2 మే 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఎంతో పోటా పోటీగా జరిగింది. ఇందులో భాగంగా చివరి రోజు శనివారం నాడు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి వి. శ్రీనివాసులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి మరెన్నో విజయాలు సాధిస్తూ జీవితంలో ఇంకా ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. అనంతరం వి స్పోర్ట్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 26 నుండి 31 తేదీ వరకు ఈ ప్రీమియర్ లీగ్ కొనసాగిందని చివరి రోజు ఫైనల్ లో ఎల్లో బ్లాస్టర్ జట్టు టోపీని గెలిచింది. రన్నరప్ గా బ్లూ తండర్స్ నిలిచింది. పిల్లలు ఎంతో ఉత్సాహంతో ఈ ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్నారని అన్నారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తామని అన్నారు. ఇందులో గెలిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు తీసుకెళ్తామని అన్నారు. ఈ ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు. వి స్పోర్ట్స్ కోచెస్ హెడ్ కోచ్ ప్రవీణ్, సీనియర్ కోచ్ శ్రీనివాస్, దినేష్ అండ్ అంగడ్, నిర్వాహకులు నరేష్ కుమార్, వినోద్, శివరాజు ఎంతో ఓపికతో నైపుణ్యంతో క్రీడా శిక్షణ ఇస్తారని క్రీడాకారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తప్పకుండా రానున్న చాంపియన్స్ ట్రోఫీలో మంచిగా రాణించి విజేతలుగా నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి ఎంతో చేశా : మీ లూకాస్



రామంతపూర్/ నగర నిజం : వచ్చేనెల 8 వ తేదీన జరగబోయే రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ మాట్లాడుతూ తాను 2019లో మొదటిసారి ప్రెసిడెంట్ పదవికి పోటీ చేశానని అన్నారు. అప్పుడు తనను అందరూ క్రిస్టియన్ అని మతం కులం పేరుతో తనను పోటీ నుంచి తప్పుకోవాలని విశ్వ ప్రయత్నాలు తన ప్రత్యర్థులు చేశారని అన్నారు. కానీ ఆ హనుమంతుడు తనను ఈ పదవిలో పోటీ చేసేటట్లు ఆశీర్వదించాడని ఆ పోటీలో పోటీచేసే ముందు ఆరోజు ఈ దేవాలయ అభివృద్ధి తానే చేస్తానని వాగ్దానం చేశానని గుర్తు చేశారు. దానికి అనుగుణంగానే ఈరోజు దేవాలయం ఎంత అభివృద్ధి చెందిందో అది అందరికీ తెలుసు అని అన్నారు. అట్లాగే అన్ని కుల దైవాలను ఇక్కడ ప్రతిష్టిస్తానని అన్నారు. అయితే ఇప్పటివరకు కొన్ని కుల దైవాలను ప్రతిష్టించామని ఇకపై ఎవరైనా అభ్యర్థనపై తమ కుల దైవాన్ని ఇక్కడ నెలకొల్పుతామని అన్నారు. ఆ దైవమే నా తోడుగా ఉన్నాడు ఎవ్వరి ప్రలోభాలకు లొంగకుండా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathnagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE